అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 234 | 04-10-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్

- స్వాగతం పలికిన నేతలు...
- జమ్మి పూజలో పాల్గొన్న సిఎం

2లో



## బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

నివాళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు



వార్త 6లో



## తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

జిఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం
కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు

2లో

## కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయింది



ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు
దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి



వార్త 2లో



2 లో..

## మనదేశ వాయుసేన సత్తా ఏమిటో చూపాం

పాక్ మిగ్‌లను కూల్చేశాం: ఎయిర్ చీఫ్ మార్షల్

## సిద్ధిపేట మట్టిలోనే సేవాగుణం

### అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజలో హరీష్ రావు



**సిద్ధిపేట, అక్షరకలం ప్రతినిధి**

సిద్ధిపేట అంటే సేవకు పెట్టింది పేరని, సిద్ధిపేట నుంచి ప్రారంభమైన అన్నదానం ఎల్లలు దాటి అమర్‌నాథ్ అయోధ్య వరకు సాగుతుందంటే సిద్ధిపేట మట్టి మహిమ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని కరీంనగర్ రోడ్డు అయ్యప్ప దేవాలయ సమీపంలో నిర్మించ తలపెట్టిన అమర్‌నాథ్ సేవా సమితి భవనం భూమి పూజ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ అమర్ నాథ్ సేవా సమితి సర్వజన హితం అని, సిద్ధిపేటలో ఆరంభించిన ఈ కార్యక్రమం ఎల్లలు దాటి విశ్వ వ్యాప్తమైందన్నారు. అమర్ నాథ్ సేవా సమితి స్ఫూర్తితో కేదార్ నాథ్, అయోధ్య వరకు సిద్ధిపేట అన్నం భక్తులకు అందుతుండడటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సిద్ధిపేట అంటే సేవకు సామాజిక, ధార్మిక ఆధ్యాత్మికతకు నిలయంగా మారిందన్నారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.



## అందరం కలిసి ఉండాలన్నదే అలయ్ బలయ్

కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

3లో

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

### ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని



నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

# తెలంగాణలో ఆర్థిక విధ్వంసం

## జీఎస్టీ వసూళ్లే ఇందుకు నిదర్శనం

## కాంగ్రెస్ పాలనపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ సంపూర్ణ విధ్వంసానికి గురైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా, సెప్టెంబర్ నెలలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా రెండేళ్ల క్రితం, కేసీఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. జీఎస్టీ వృద్ధిలో ఈ పతనం, రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ఆర్థికవ్యవస్థ ఎంత విధ్వంసం పాలయ్యిందో చెప్పే ఒక నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం నుండి ఐటీ వరకూ అన్ని రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి దన్ను ఇవ్వడంతో ఆర్థికవ్యవస్థ పరుగులు తీసి, రికార్డులు తిరగరాసిందని కేటీఆర్ తెలిపారు. కానీ, నేడు కాంగ్రెస్ పాలనలో, పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందని మండిపడ్డారు. అరాచకత్వం, అవినీతి, అనుభవలేమి కలగలసిన రేవంత్ పాలనలో తెలంగాణ ఆర్థిక విధ్వంసానికి గురవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధ్వంసాన్ని వెంటనే ఆపడానికి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సిఎం బందోబస్తుకు వెళుతుండగా డిఎస్పీకి ప్రమాదం

**జడ్చర్ల, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బందోబస్తుకు వెళ్తుండగా మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో డీఎస్పీ స్వల్ప గాయాలతో బయటపడగా.. ఆయన డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. జడ్చర్ల మండలం గంగాపూర్ సమీపంలో డీఎస్పీ వాహనాన్ని లారీ ఢీకొట్టింది. దీంతో, పోలీస్ వాహనంలో ప్రయాణిస్తున్న డీఎస్పీ, డ్రైవర్ గాయపడ్డారు. ఈ ఘటనలో పోలీసు వాహనం ధ్వంసమైంది. జడ్జర్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీఎస్పీని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శించారు. తీవ్ర గాయాలపాలైన కానిస్టేబుల్ ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు.

# ఏడుపాయలలో తగ్గని మంజీరా ఉధృతి

**మెదక్, అక్షరకలం ప్రతినిధి**

మెదక్ జిల్లా ఏడుపాయలలో మంజీరా నది ఉధృతి కొనసాగుతోంది. దీంతో వన దుర్గామాత ఆలయాన్ని ఆనుకుని భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట నుంచి 1.09లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దసరా సందర్భంగా భక్తులు రాకుండా కట్టడి చేశారు. నది పరివాహకం నుంచే భక్తులు దండాలు పెట్టుకుని వెళ్లారు.

# దాండియా వద్ద రెండు గ్రూపుల ఘర్షణ

## పలువురు యువకులకు కత్తి గాయాలు

**కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు. సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు.

# కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయింది

## ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్, క్షరకలం ప్రతినిధి**

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదారాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచు కుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

# కొండారెడ్డిపల్లి దసరా వేడుకల్లో సిఎం రేవంత్



## స్వాగతం పలికిన నేతలు...జమ్మి పూజలో పాల్గొన్న సిఎం

**నాగర్ కర్నూల్, అక్షరకలం ప్రతినిధి**

దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా







ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిప్లలెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిప్లలెలో భారీగా పోలీసులు మోహరించారు. దసరా వేడుకల్లో భాగంగా కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి పూజ కార్యక్రమంలో సిఎం రేవంత్ పాల్గొన్నారు.





కొండారెడ్డిపల్లిలో కుటుంబసభ్యులతో కలిసి కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం. ÷రిళిట మైసమ్మ అమ్మవారి దర్శనం అనంతరం దసరా వేడుకల్లో భాగంగా జమ్మిచెట్టు పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు.





# మనదేశ వాయుసేన సత్తా ఏమిటో చూపాం

## పాక్ మిగ్‌లను కూల్చేశాం: ఎయిర్ చీఫ్ మార్షల్

న్యూఢిల్లీ,

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వాయుసేన సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఏపీ సింగ్ తెలిపారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కచ్చితంగా కొట్టామని.. ఆ సమయంలో భారత్ శక్తిని ప్రపంచ దేశాలు చూశాయన్నారు. త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేశామన్నారు. వాటిలో ఎఫ్-16, ఎఫ్ -17 యుద్ధ విమానాలు ఉన్నట్లు తెలిపారు. పాక్‌లోని దాదాపు 300 కి.మీ.ల లక్ష్యాలను ఛేదించినట్లు ఆ దేశాన్ని మోకాళ్లపై కూర్చొనేలా చేశామన్నారు. ఆపరేషన్ సమయంలో కేంద్రం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో మన సైన్యం శత్రుదేశానికి చుక్కలు చూపించిందని పేర్కొన్నారు. ఇతర దేశాలతో ఘర్షణలు తలెత్తిన సమయాల్లో వాటిని ఎదుర్కోవాలి, పరిష్కరించుకోవాలనే విషయాలను భారత్ నుంచి నేర్చుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించారు. భవిష్యత్తు సవాళ్లను అధిగమించేందుకు రక్షణరంగంలో స్వావలంభన కోసం 'సుదర్శన చక్ర'ను తయారుచేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం ఇప్పటికే త్రివిధ దళాలు పనిని ప్రారంభించాయని తెలిపారు. ఇకపోతే మనం ఆపరేషన్ సిందూర్ తరవాత ఇప్పుడు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కనేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నామన్నారు. మన అస్త్రశస్త్రాలు అన్నీ గేమ్ ఛేంజర్‌లేనని అన్నారు. స్వయంసహాయక శక్తితో భారత్ తిరుగులేని సామర్థ్యం సాధించిందని అన్నారు. మన ఆయుధ సంపత్తి తిరుగులేని దన్నారు.

# బ్రహ్మోస్ ను మించి ధ్వని క్షిపణి

## తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

బ్రహ్మోస్ ను మించి ధ్వని క్షిపణి తయారీకి డిఆర్‌డిఎ రంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. రక్షణ రంగంలో స్వయంసమృద్ధి సాధిస్తున్న భారత్.. మరింతగా అభివృద్ధిపై దృష్టి సారించింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్ తరవాత తమ దృష్టిని పెంచింది. స్వదేశీ అధునాతన ఆయుధాల ఉత్పత్తికి పెద్దపీట వేస్తోంది. అధునాతన క్షిపణి వ్యవస్థలు, ఫైటర్ జెట్లు, డ్రోన్ల ప్రాజెక్టులపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణి ప్రయోగాలను ముమ్మరం చేస్తోంది. ఇందులో భాగంగా హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ 'ధ్వని' పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని డీఆర్‌డీఓ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దడ పుట్టించిన బ్రహ్మోస్ కంటే ఈ క్షిపణులు భీకరంగా పనిచేస్తాయని అంచనా. అత్యంత వేగంగా ప్రయాణిస్తూ సుదూర లక్ష్యాలను నిమిషాల్లో ఛేదించగల సామర్థ్యం హెచ్‌జీవీల సొంతం. శబ్ద వేగానికి ఐదారు రెట్ల కంటే అధిక వేగంతో ఈ క్షిపణులు ప్రయాణించగలవు. డీఆర్‌డీఓ సిద్ధం చేస్తోన్న హెచ్‌జీవీ (ఆతలజీనితి) సుమారు గంటకు 7వేలకుపైగా కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లేలా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. 1500 నుంచి 2వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగలదని అంచనా. వేగంతో పాటు దిశను మార్చుకునే సామర్థ్యం ఉండడంతో శత్రుదేశాల గగనతల రక్షణ వ్యవస్థలకు స్పందించే సమయం కూడా ఇవ్వదని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. హైపర్‌సోనిక్ క్రూజ్ క్షిపణులకు భిన్నంగా ఈ నూతన గ్లైడ్ వెహికల్ ఉంటుంది. రాకెట్ సాయంతో అత్యంత ఎత్తుకు వెళ్లి.. అక్కడ నుంచి విడిపోయి హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యంవైపు దూసుకెళ్తుంది. శత్రువుల గగనతల నిరోధక వ్యవస్థలకు చిక్కకుండా లక్ష్యాలను ఛేదించే సామర్థ్యమున్న ఈ హెచ్‌జీవీ పరీక్షలను డీఆర్‌డీఓ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, థర్మల్ మేనేజిమెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు, గైడెన్స్ వ్యవస్థకు సంబంధించి క్షేత్రస్థాయి, వైమానిక పరీక్షలు చేసింది. ఈ ఏడాది చివరి నాటికి 'ధ్వని' పూర్తి స్థాయి పరీక్షలు జరిపేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

## విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్

## రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా




**న్యూఢిల్లీ,**

ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ భారత్‌ను విమర్శించే కాంగ్రెస్ నేతను చూసి.. దేశ ప్రజలు అవమానకరంగా భావిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంచుతుంటే..దానిని ఎలా తగ్గించాలా అని రాహుల్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంట పనులు చేయడం వల్ల ప్రజలకు వారిపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. భాజపా నేత ప్రదీప్ భండారీ సైతం రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారతదేశాన్ని, దాని పురోగతిని ద్వేషించే వ్యక్తి మాత్రమే విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తాడని అన్నారు. ఇదే మనస్తత్వంతో గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పాలకులు దేశ అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం చూసి..అసూయతో రాహుల్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పటికీ భారత్‌ను వ్యతిరేకించే నేతగానే మిగిలిపోతారన్నారు. ప్రస్తుతం కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

**విజయవాడ,**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ–మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి. శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవేత్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయినప్పుడు, మానవాళికి సర్వతోముఖాభివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతున్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పులేదు.

# భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

## కొలింబియా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,**

నరేంద్ర మోడీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నా యంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియా పర్యటనలో ఉన్న ఆయన ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత్‌లో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిఒక్కరికీ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ వ్యవస్థ ముప్పేటదాడిని ఎదుర్కొంటోందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. ఇంధన వినియోగంలో వచ్చిన మార్పులతో అనేక సామ్రాజ్యాల సృష్టి జరుగుతూవస్తోంది. బ్రిటిష్‌వారు ఆవిరి యంత్రం, బొగ్గుపై నియంత్రణ సాధించారు. తర్వాత వారు సూపర్‌పవర్‌గా మారారు. ఆ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి 1947లో మేం స్వాతంత్ర్యం సాధించుకున్నాం. పెట్రోల్ వినియోగం పెరిగింది. ఆ క్రమంలో అమెరికన్ల పట్టుపెరిగింది. ప్రపంచం ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్ వైపు మళ్లుతోంది. ఇప్పుడు పోటీ అమెరికా, చైనా మధ్య నెలకొని ఉంది. ఈ విషయంలో చైనానే ముందుంది. చైనాకు భారత్ పొరుగుదేశం. అమెరికాకు మిత్రదేశం. ఈ రెండు దేశాలు పోటీపడుతుంటే మధ్యలో మేం ఉన్నాం. చైనాకంటే భారత్ జనాభా ఎక్కువ. ఆ దేశంలో కేంద్రీకృత వ్యవస్థ ఉంది. ఇండియాలో వికేంద్రీకృత, వైవిధ్య వ్యవస్థ ఉంది. అది సంక్లిష్టంగా ఉంటుంది. చైనాతో పోల్చుకుంటే భారత్‌కున్న సామర్థ్యాలు భిన్నమైనవి. మా దేశం అధ్యాత్మిక, సైద్ధాంతిక సంప్రదాయాలను కలిగిఉంది. అవి ఈనాటికీ ఆచరణీయమైనవి. చైనాలాగా భారత్ తన ప్రజలను అణచి వేయదని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మాది సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ. కానీ ఉత్పత్తి భారీ స్థాయిలో లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో లేదు. చైనా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది. కానీ మాకు ప్రజాస్వామ్య వ్యవస్థే ఉండాలి. అలాంటి వ్యవస్థను అభివృద్ధి చేయడమే సవాలని పేర్కొన్నారు.

# విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

## పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్



**వాషింగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చ్ నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్,్గ ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు. అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే. విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ నిబంధనలు ఏమేరకు అమలుచేస్తున్నారనే అంశాన్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను సమీక్షించి తెలుసుకొంటుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ లబ్దిని రెండేళ్లపాటు ఆపేస్తారు.

# టిమ్ రాబిన్సన్ ఊహకందని ఊచకోత

**న్యూజిలాండ్,**

ఆస్ట్రేలియా మధ్య జరిగిన తొలి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో, న్యూజిలాండ్‌కు చెంన యువ బ్యాట్స్‌మెన్ టిమ్ రాబిన్సన్ తన అద్భుతమైన సెంచరీతో అందరి దృష్టిని ఆకర్షించాడు. కేవలం 23 ఏళ్ల వయసులోనే, అతను తన కెరీర్‌లోని తొలి టీ20ఐ శతకాన్ని సాధించి, ఎన్నో కీలక రికార్డులను అధిగమించి, క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించాడు. మౌంట్ మాంగనుయ్ వేకగా జరిగిన ఈ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా టాస్ గెలిచి న్యూజిలాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిం. అయితే, న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే తడబడిం. కేవలం 6 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట సమయంలో, మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన టిమ్ రాబిన్సన్ అద్భుతంగా రాణించాడు. రాబిన్సన్ 66 బంతుల్లో 106 పరుగులు (నాటౌట్) చేసి, 6 ఫోర్లు, 5 సిక్సర్లతో చెలరేగి, న్యూజిలాండ్‌ను గౌరవప్రదమైన 181/6 స్కోరుకు చేర్చాడు. ఈ సెంచరీతో అతను కొన్ని ముఖ్యమైన రికార్డులను నెలకొల్పాడు. టిమ్ రాబిన్సన్ తన సెంచరీలో బౌండరీల (ఫోర్లు, సిక్సులు) ద్వారా 66 పరుగులు సాధించాడు. దీని ద్వారా, అతను అంతకుముందు బాబర్ ఆజమ్ (2023లో న్యూజిలాండ్‌పై 62 బౌండరీ పరుగులతో సెంచరీ) పేరిట ఉన్న ఒక %u20×% సెంచరీలో బౌండరీల ద్వారా ఎక్కువ పరుగులు చేసిన రికార్డును బద్దలు కొట్టాడు. బౌండరీ పరుగుల రికార్డులో రోహిత్ శర్మ కూడా రాబిన్సన్ కంటే వెనుకబడ్డాడు. రాబిన్సన్ న్యూజిలాండ్ తరఫున %u20×% సెంచరీ సాధించిన వారిలో రెండవ అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలో ఎదురైన ఒత్తిడిని తట్టుకుని, డారిల్ మిచెల్ (34)తో కలిసి కీలకమైన 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, జట్టును పతనంలో నుంచి బయటపడేశాడు. అయితే, టిమ్ రాబిన్సన్ అద్భుత సెంచరీ న్యూజిలాండ్‌కు విజయాన్ని అంంచలేకపోయిం. 182 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ (43 బంతుల్లో 85 పరుగులు) అద్భుతమైన బ్యాటింగ్‌తో సునాయాసంగా ఛేదించిం. ఆస్ట్రేలియా కేవలం 16.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 185 పరుగులు చేసి, 6 వికెట్ల తేడాతో విజయం సాధించిం. ఈ విజయంతో ఆస్ట్రేలియా మూడు మ్యాచ్‌ల %u20×% సిరీస్‌లో 1–0 ఆక్యంలోకి దూసుకెళ్లిం. మొదటి %u20×% మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఓడిపోయినప్పటికీ, యువ సంచలనం టిమ్ రాబిన్సన్ తన అరంగేట్రం శతకంతో క్రికెట్ ప్రపంచానికి తన గురించి తెలియజేశాడు. అతని ఇన్నింగ్స్ బాబర్ ఆజమ్, రోహిత్ శర్మ వంటి గ్గజాల రికార్డులపై చర్చకు తెరలేపిం. భవిష్యత్తులో రాబిన్సన్ ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి.

# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన

## కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ కు చోటు

ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు. భారత్–ఏ తరఫున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హోమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్ధనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

## ఆయుధ పూజకు ప్రాధాన్యం

## వాహన పూజలకూ ప్రత్యేకత

దసరా రోజున లోహ పరికరాలను, ఆయుధాలను పూజించే సాంప్రదాయం ఉంది. ఆధునిక కాలంలో వాహనాలను కూడా పూజిస్తున్నారు. వాహనాలను శుభ్రం చేసి దసరా రోజు పూలదండ వేసి పూజలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లు, బరాక్సలలో కూడా ఆయుధాలను పూజించడం ఆనవాయితీగా మారింది. దీనికి కూడా దుర్గాదేవి లోహుడు అనే రాక్షసుని వధిస్తే లోహం పుట్టిందని .. అందుకనే దసరా రోజున లోహపరికరాలని పూజించే ఆనవాయతీ వచ్చిందని చెబుతారు. దుర్గ అంటే దుర్గములను తొలగించేది అని అర్ధం. దుర్గేయురాలు కనుక దుర్గ అయింది. పురాణాల ప్రకారం దుర్గ అంటే అర్ధం ఏమిటంటే దుర్ అంటే దుఃఖం, దుర్భిక్షం, దుర్వ్యసనం, దారిద్య్రం మొదలైనవి. 'గ' అంటే నశింపచేసేది. కనుక దుర్గను ఆరాధించడం వలన దుష్టశక్తులు, భూత, ప్రేత, పిశాచ, రాక్షసుల బాధలు దరిచేరవు అని నమ్మకం. అందుకనే నవ రాత్రులు తొమ్మిది రోజుల్లో మొదటి మూడు రోజులు దుర్గారూపాన్ని ఆరాధించి అరిషడ్వర్గాలను.. తర్వాత మూడు రోజులు లక్ష్మి రూపాయలను ఆరాధించి సిరిసంపదలను, చివరి మూడు రోజులు సరస్వతి దేవి రూపాలను ఆరాధించి జ్ఞానాన్ని పొందుతారని పెద్దల నమ్మకం. ఈ తొమ్మిది రోజులు దుర్గసహస్రనామ పారాయణము అత్యంత ఫలవంతం. అంతేకాదు'దుం' అనే బీజాక్షరముతో కలిపి దుర్గాదేవిని పూజిస్తారు. ఈ దుర్గాష్టమి సోమవారం రోజున వస్తే అత్యంత శ్రేష్టమైన రోజుగా భావిస్తారు. దసరా నవరాత్రి దీక్షలో అతి ముఖ్యమైనది తిది నవమి. ఈ తొమ్మిదవ రోజు మంత్ర సిద్ది కలుగును. కనుక 'సిద్ధదా' అని నవమికి పేరు. ఈ మహర్నవమి రోజున దేవి ఉపాసకులు అంతవరకు తాము చేసిన జపసంఖ్య ఆధారంగా హోమాలు చేస్తారు. ఇలా చేయడం వలన సర్వసిద్ధుల సర్వాభీష్ట సంసిద్ధి కలుగుతుందని నమ్మకం. ఈ మహర్నవమి రోజున క్షత్రియులు, కార్మికులు, వాహన యజమానులతో పాటు కులవృత్తులవారు తమ తమ ఆయుధాలను, పని ముట్లను పూజిస్తారు. దసరా నవరాత్రులలో చివరి రోజు విజయ దశమిగా జరుపుకుంటారు. ఆశ్వయుజ దశమికి శ్రవణా నక్షత్రంతో కలిస్తే విజయా అనే సంకేతం అని అర్ధం. అందుకనే దీనికి 'విజయదశమి అనే పేరు వచ్చింది. ఇలా నవరాత్రులు భక్తీ శ్రద్దలతో అమ్మవారిని పూజించి అమ్మ దయకు పాత్రులవుతారు. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే భావిస్తారు అమ్మవారు భక్తులు .

## ఎమ్మెల్యే అనుచరుల దాడి

**గుంటూరు,**

గుంటూరు ఎస్పీ కార్యాలయం ముందు మహిళల ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అనుచరులు తమపై దాడి చేసి ఇబ్బంది పెట్టారంటూ కోటేశ్వరమ్మ అనే మహిళ ఆమె కూతురుతో కలిసి ఎస్పీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. తమపై దాడి జరిగిందని మేడికొండూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, సీఐ దురుసుగా వ్యవహరిస్తున్నారు అని బాధిత మహిళలు పేర్కొంటున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు గాని నిందితుల్ని అరెస్టు చేయలేదంటున్నారు. మైనర్ బాలిక దాడి కేసులో నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. రోశయ్యతో పాటు మరి కొంత మంది మా మామయ్యపై నాపై నడి రోడ్డులో దాడి చేశారు అని బాధిత మహిళ బంక కొటేశ్వరమ్మ తెలిపింది. మాపై కేసు పెడితే మీకు పథకాలు రాకుండా చేస్తామని బెదిరిస్తున్నారు.. సెప్టెంబర్ 14వ తేదీన మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు అని ఆవేదన వ్యక్తం చేసింది. మేము కేసు పెడితే మా పైనే తిరిగి అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అనుచరులమని తమను బెదిరిస్తున్నారు.. మమ్మల్ని కొట్టిన వారిని సాక్ష్యం చెప్పకుండా పోలీసులు భయపెడుతున్నారు.. కొట్టిన వారిని అరెస్ట్ చేయకుండా మమ్మల్ని విచారణ పేరుతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు అని బాధిత మహిళ ఆరోపించింది.

## దసరారోజు రావణ దహనం

**విజయవాడ,**

దసరా పండుగ హిందువులకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడు రావణుడిని ఓడించిన విజయాన్ని, అలాగే దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. దసరా రోజున రావణ దహనం చేయడం, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం వంటి సంప్రదాయాలు ఉంటాయి. ఇకపోతే ప్రతి సంవత్సరం దసరా వచ్చినప్పుడు, దేశవ్యాప్తంగా రావణుడి దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఢిల్లీ సహా అనేకరాష్ట్రల్లో రావణదహనం చేస్తారు. మత విశ్వాసాల ప్రకారం, రావణుడికి పది తలలు బ్రహ్మ ఇచ్చిన వరంగా వచ్చాయి. అతను బ్రహ్మను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్రమైన తపస్సు చేసి, తనను తాను పదిసార్లు శిరచ్ఛేదం చేసుకున్నప్పుడు, అతని అంకితభావానికి మెచ్చిన బ్రహ్మ అతని అపారమైన జ్ఞానం, శక్తికి చిహ్నంగా పది తలల వరం ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి. అయితే, రావణాసురుడి పది తలలు అతని 10 ముఖ్య లక్షణాలను కూడా సూచిస్తాయి. రావణుడికి ఎంత జ్ఞానం ఉన్నా.. సకల సంపదలు కలిగి ఉన్నా.. మితిమీరిన కోరికల వల్ల అతడు ఏదీ అనుభవించలేకపోయాడు. రావణుడు తన జ్ఞానం, శక్తి పట్ల గర్వపడ్డాడు, చివరికి అది అతని పతనానికి దారితీసింది.రావణుడిని దహించే సంప్రదాయం, దుష్టత్వాన్ని శిక్షించి, ధర్మాన్ని నిలబెట్టడానికి జరుగుతుంది. రావణుడు రాముడి భార్య అయిన సీతను అపహరించి, తన సొంత రాజ్యమైన లంకలో బంధించాడు. సీతను విడిపించుకోవడానికి, రావణుడిని ఓడించి, ధర్మాన్ని స్థాపించడానికి రాముడు రావణుడితో యుద్ధం చేసి అతన్ని సంహరించాడు.

## లిక్కర్ లోడ్‌తో వెళు తున్న డిసిఎంకు ప్రమాదం

**హైదరాబాద్,**

హైదరాబాద్ రామంతపూర్‌లో లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎం విద్యుత్ ప్రమాదానికి గురయ్యింది. డ్రైవర్ అప్రమత్తతో ప్రమాద తప్పింది. సకాలంలో మంటలను ఆర్పారు. అయితే కొందరు చెల్లాచెదురుగా పడివున్న బాటిళ్లను ఎత్తుకెళ్లారు. లిక్కర్ లోడ్ డీసీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్న ఘటన చోటు చేసుకుంది. కరెంట్ వైర్లు కిందికి ఉండటం వల్ల డీసీఎం షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు వ్యాపించడాన్ని గమనించి వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మంటల ప్రభావంతో డీసీఎంలో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే.. మంటల వల్ల రోడ్డు మీద కొన్ని మద్యం సీసాలు పడ్డాయి. ఇది చూసిన పబ్లిక్ అందిన కాడికల్లా రోడ్డు మీద పడ్డ సీసాలను సేకరించారు. పలువురు స్థానికులు ఆ సీసాలను ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై సమాచారాన్ని సేకరిస్తూ మద్య నిల్వ, విద్యుత్ సేఫ్టీ అంశాలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా షార్ట్ సర్క్యూట్ కారణాలను గుర్తించడానికి ÷ర్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు కొనసాగిస్తోంది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

**ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన**

**విశాఖపట్టణం,**

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

**విజయవాడ**

ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున దుర్గమ్మ మహిషాసురమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు, భవానీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్రరూపమని పండితులు చెప్పారు. జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు. ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషాసురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది.అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమర్ధిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగుముద్దగా ఆవిర్భవించి.. సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషాసుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం. మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

**నిర్మల్,**

ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్బంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్బంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకంతో సోమవార్ం భారీగా తరలివచ్చారు. ఆరోజు అక్షరాభ్యాసాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు.

## 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

**ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం**

**ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ**

**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం**

**దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు**

**విజయనగరం,**

ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఏపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.

## గూగుల్ డేటా సెంటర్‌ను అడ్డుకునే యత్నం

**విశాఖపట్నం,**

గూగుల్ డేటా సెంటర్ కోసం భూ సేకరణలో రైతులకు తెలీకుండా కోర్టులో తప్పుడు కేసులు ఫైల్ చేసిన ఉదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విశాఖ ఎయిర్ పోర్టులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ సీఎంకు స్వాగతం పలికిన అనంతరం డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిని.. ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎంకు వివరించారు. ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుకు ఆటంకాలు సృష్టించే ఆలోచనతో వైకాపా పెద్దల తరఫున పని చేస్తున్న బినామీ విషయంలో గట్టి చర్యలకు సీఎం ఆదేశించారు. రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేయడం.. ఆ పేర్లలో మృతి చెందిన రైతు పేరు ఉండడం పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భూములిచ్చిన రైతులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. భూసేకరణ ప్రాంతాల్లో ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత దాన్ని పెంచడమనేది ఎక్కడా లేదని.. కేవలం ఇక్కడి రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ధర పెంచామనే విషయాన్ని గ్రహించాలని సీఎం పేర్కొన్నారు. త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేయాలని సూచించారు.

## కరూర్ ఘటనతో విజయ్ తీవ్ర మనస్థాపం

**రాష్ట్ర పర్యటనలు రద్దు చేసుకున్నట్లు వెల్లడి**

**చెన్నై,**

తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత, స్టార్ యాక్టర్ విజయ్ నిర్వహించిన ర్యాలీ విషాదకరంగా ముగిసింది. కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇది ఆ రాష్ట్రంలో రాజకీయంగా విమర్శలు ప్రతివిమర్శలకు కారణమైంది. అధికార డీఎంకే పార్టీ మాట్లాడుతూ.. విజయ్ పోలీసుల నిబంధనలు, నియమాలను ఉల్లంఘించినట్లు ఆరోపించింది. ఈ వ్యవహారంలో డీఎంకే కుట్ర ఉందని విజయ్ పార్టీ ఆరోపించింది. స్వతంత్ర సంస్థ లేదా సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.ఈ విషాదకర ఘటన తర్వాత విజయ్ తన రాష్ట్ర వ్యాప్త పర్యటన రద్దు చేసుకున్నారు. తొక్కిసలాట తర్వాత విజయ్ ర్యాలీలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ర్యాలీని కొన్ని రోజుల వరకు రద్దు చేయాలని టీవీకే భావించినట్లు తెలుస్తోంది. రెండు వారాల పాటు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

**లక్నో,**

పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# భారత్‌కు క్షమాపణలు చెప్పిన పీసీబీ చీఫ్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ భారత్?కు క్షమాపణలు చెప్పారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇకపై కొత్తగా మొదలుపెట్టాలని అన్నారు. నఖ్వీ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ తర్వాత ట్రోఫీని తనతో తీసుకెళ్లారు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించిం. నఖ్వీ ఇంతకాలం మొండిగా ఉన్నారు, కానీ ఇప్పుడు దిగివచ్చారు. ట్రోఫీని తిరిగి ఇవ్వడంపై కూడా స్పంంచారు.నఖ్వీ మాట్లాడుతూ.. ఏసీసీ సమావేశంలో, "ఏం జరిగిందో



జరగకూడదు, కానీ ఇప్పుడు మనం కొత్తగా ప్రారంభించాలి. సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వచ్చి ట్రోఫీని తీసుకెళ్లవచ్చు." దుబాయ్‌లో మంగళవారం (సెప్టెంబర్ 30)న ఏసీసీ సమావేశం జరిగిం. ఇందులో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అంశాన్ని లేవనెత్తిం. ఆ తర్వాత నఖ్వీ క్షమాపణలు చెప్పారు. ఫైనల్‌లో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. నఖ్వీ చాలాసేపు ఎదురుచూశారు, కానీ



టీమ్ ఇండియా ఆటగాళ్లు అంగీకరించలేదు. ఆ తర్వాత నఖ్వీ ట్రోఫీ, మెడల్ రెండింటినీ తీసుకుని వెళ్లిపోయారు.పాకిస్థాన్ నుంచి కూడా నఖ్వీకి కష్టాలు పెరుగుతున్నాయి. మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది నఖ్వీని వ్యతిరేకిస్తూ.. ఆయన ఒక పదవికి రాజీనామా చేయాలని అన్నారు. నఖ్వీ పీసీబీ చీఫ్‌గా ఉండటంతోపాటు పాకిస్తాన్ హోంమంత్రిగా కూడా ఉన్నారు. అఫ్రిది టెలికాం ఆసియా స్పోర్ట్‌తో మాట్లాడుతూ.. నఖ్వీ ఒక పదవికి రాజీనామా చేయాలి. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉం.మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ మాట్లాడుతూ.. క్షమాపణలు చెబుతున్నారా లేదా అనే వేరే విషయం. ట్రోఫీ అతని వ్యక్తిగత ఆస్తి కాదు, అతను ఎలా తీసుకెళ్లారు. ఔట్ అయితే బ్యాట్, బాల్ తీసుకుని వెళ్లినట్లుగా ఉంది ఇది.

# క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

## మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ

తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్ క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హరీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు.ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా సిగ్గుగా అనిపించిందని, ఈతరం ఆటగాళ్లకు ఏమైందని కిర్మాణి వ్యాఖ్యానించాడు. ఆసియాకప్ లో జరిగినది విచారకరమైందని, ఈ విషయంపై స్పంంచాలని తనకు ఎన్నో మెసేజీలు వచ్చాయని పేర్కొన్నాడు. క్రికెట్ జెంటిల్మన్ గేమ్ అని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు. మరోవైపు ఈసారి ఆసియాకప్ నిర్వహణ వివాదాలకు గురైన సంగతి తెలిసిందే. పాక్ హోం మంత్రి, పీసీబీ ఛీఫ్, ఏసీసీ అధ్యక్షుడు అయిన మోహ్సిన్ నఖ్వి నుంచి కప్పును స్వీకరించబోమని, టీమిండియా తేల్చి చెప్పడంతో నఖ్వి ఆ కప్పును తన వెంట తీసుకెళ్లడం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యిం. తాజాగా జరిగిన ఘటనలు క్రికెట్ ప్రేమికులను నివ్వెరపరుస్తున్నాయని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యేస్ట్ రేటింగ్స్

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్?లో అభిషేక్? వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్?లో ప్రస్తుతం టాప్ ర్యాంక్?లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్?లో ఈ ఫార్మాట్?లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్? కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్? రికార్డ్? కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్?లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్?








సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్? విషయానికొస్తే ఆసియా కప్?లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్?కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్? ప్లేస్?లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్?లో 17 వికెట్లతో టాప్?లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్?తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్?లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్?తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్?లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్?ల్లో 200.00 స్ట్రైక్ రేట్?తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్?లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్?గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్?తో 6 ఇన్నింగ్స్?ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్?లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్?తో భారత్?ను విజేతగా నిలిపాడు.




# పాక్ కు నో అబ్జక్షన్ సర్టిఫికెట్లు రద్దు

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్‌తో తలపడిన పాకిస్థాన్ క్రికెట్ జట్టు మరోసారి ఘోర పరాజయాన్ని చవిచూసిం. తొలిసారి ఇరు జట్లు ఫైనల్‌లో తలపడగా, ఆ మ్యాచ్‌లోనూ భారత్ ఆధిపత్యం చూపించిం. అంతేకాకుండా ఈ ఎడిషన్‌లో భారత్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల్లోనూ పాక్ జట్టు వరుసగా ఓటమిపాలైం. స్వదేశంలో జరిగిన ఈ పరాజయాలు పాక్ అభిమానులను తీవ్ర ఆగ్రహానికి గురిచేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు  కీలక నిర్ణయం తీసుకుం. ఇకపై తమ ఆటగాళ్లను విదేశీ క్రికెట్ లీగ్‌ల్లో ఆడనివ్వబోమని బోర్డు ప్రకటించిం. సాధారణంగా ఆటగాళ్లు ఏదైనా లీగ్‌లో పాల్గొనాలంటే తమ బోర్డు నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ( తీసుకోవాలి. కానీ పీసీబీ ఈ అనుమతులను ఇక జారీ చేయబోమని స్పష్టం చేసిం. బోర్డు సీనియర్ అధికారి సుమైర్ అహ్మద్ దీనిపై కీలక ప్రకటన చేశారు. పీసీబీ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్థాన్ క్రికెట్‌కే నష్టాన్ని కగిస్తుందని నిపుణుల అభిప్రాయం. ఇప్పటికే పాక్ క్రికెట్




పతనావస్థలో ఉందని వారు చెబుతున్నారు. దేశంలో మౌక వసతులు పరిమితంగానే ఉండటంతో, ఆటగాళ్లు విదేశీ లీగ్‌ల ద్వారా అనుభవం, ఆర్థిక లాభాలు పొందుతున్నారు. అక్కడ ఆడటం వలన కొత్త కోచ్‌ల నుంచి శిక్షణ, వేర్వేరు పిచ్‌లపై ప్రాక్టీస్ చేసే అవకాశాలు వస్తాయి. అంతర్జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించడానికి ఇవి చాలా ఉపయోగపడతాయి.




అంతేకాకుండా ఆర్థికంగా కూడా విదేశీ లీగ్‌లు ఆటగాళ్లకు పెద్ద సహాయం చేస్తున్నాయి. %ూజదీ% నుంచి వచ్చే వేతనాలు తక్కువగానే ఉండటం వల్ల ఆటగాళ్లు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుం. అయితే విదేశీ టీ20 లీగ్‌లలో ఆడితే మంచి మొత్తంలో సంపాంచుకునే అవకాశం ఉంటుం. ఈ అవకాశాన్ని కోల్పోతే ఆటగాళ్లకు పెద్ద దెబ్బ తగులుతుందని అంచనా.అయితే పీసీబీ మాత్రం వేరేలా ఆలోచిస్తోం. ఆటగాళ్లు విదేశీ లీగ్‌లలో ఎక్కువగా ఆడడం వల్ల జట్టులో నిలకడ తగ్గుతోందని, క్రమశిక్షణ లోపిస్తోందని బోర్డు భావిస్తోం. ఫలితంగా అంతర్జాతీయ టోర్నీల్లో జట్టు విఫలమవుతోందనే అభిప్రాయానికి వచ్చిం. వరుసగా భారత్ చేతిలో ఓటములు ఎదురవ్వడం బోర్డు ఆగ్రహాన్ని మరింత పెంచిం. అందుకే కఠిన నిర్ణయం తీసుకుని, %చీూజ% ల జారీని నిలిపివేసిం.పీసీబీ ఈ చర్యతో జట్టు స్థిరత్వం పెరుగుతుందా లేక ఆటగాళ్ల భవిష్యత్తు మరింత అంధకారంలో పడుతుందా అనే ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారిం. ఎందుకంటే ఆటగాళ్లు ఆర్థికంగా, ఆటపరంగా కూడా నష్టపోయే అవకాశం ఉం. మరోవైపు, పీసీబీ మాత్రం దీర్ఘకాలికంగా జట్టు లాభం కోసం తీసుకున్న చర్యగా దీన్ని సమర్థించుకుంటోం. మొత్తానికి ఆసియా కప్ ఫైనల్‌లో ఎదురైన పరాజయం పాక్ క్రికెట్‌లో మార్పులకు దారి తీసిం. విదేశీ లీగ్‌లపై పీసీబీ వేసిన ఈ దెబ్బ, ఆటగాళ్ల కెరీర్‌పై ఎలా ప్రభావం చూపుతుందో చూడాలి.



# బాపూఘాట్ వద్ద గాంధీజయంతి వేడుకలు

## నివాళి అర్పించిన గవర్నర్, సిఎం తదితరులు



హైదరాబాద్,

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. బాపూఘాట్ వద్ద నివాళులు అర్పించిన వారిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బాపూఘాట్ వద్ద సర్వమత ప్రార్థనల్లో గవర్నర్ పాల్గొన్నారు. దసరా రోజు కూడా కావడంతో గవర్నర్ తదితరులు పాల్గొని శుభకాంక్షలు తెలిపారు.
















హైదరాబాద్
శనివారం,
04 అక్టోబర్ 2025
అక్షరకలం
తెలుగు దినపత్రిక









# మన శంకరవరప్రసాద్ గారు శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

# సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు



గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలనీ తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు.

# ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు.



# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు

'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా? శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది? మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి? మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు. సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరింపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది. ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాపకాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్ధం వరకూ విజయవంతమయ్యారు. సెకండాఫ్‌లో ఆయన కథని మరో దారి పట్టించినట్టు అనిపిస్తుంది. దాదాపు సన్నివేశాలు ఆకాశ్ (అరుణ్ విజయ్) ఈగో చుట్టూనే సాగడంతో అదొక కథ, ఇదొక కథ అన్న భావన కలుగుతుంది. మళ్లీ పతాక సన్నివేశాలతో అసలైన ఇడ్లీ కొట్టు కథలోకి వచ్చేసినట్టు అనిపిస్తుంది. ఆరంభ సన్నివేశాలతోనే ధనుష్ సొంతూరుకి తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. శివ కేశవులు చనిపోవడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. తండ్రి నడిపిన ఇడ్లీ కొట్టుని మురళి ఏం చేశాడు? దానిపై ఓ నిర్ణయానికొచ్చాక అతను ఎలాంటి పాట్లు పడ్డాడు? శివ కేశవులు చేసినంత రుచిగా ఇడ్లీలు చేయడం ఎలా సాధ్యమైందనే విషయాలు సినిమాకి కీలకం. ఇడ్లీ కొట్టుని మళ్లీ కొత్తగా నిర్మించుకోవాల్సి రావడం, ఆ సంఘటనని ఎ÷–లాష్‌బ్యాక్‌లో తల్లిదండ్రులతో ముడిపెట్టడం తరహా సన్నివేశాలు మళ్లీ సినిమాని అసలైన కథలోకి తీసుకొచ్చినట్టు అనిపిస్తాయి. ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులతో ముడిపడిన ఈ తరహా కథల్ని ఒకొక్కరు ఒక్కో శైలిలో ఆవిష్కరించారు. 'ఇడ్లీ కొట్టు'తో ధనుష్ చేసిన ఆ ప్రయత్నం చాలావరకూ ఆకట్టుకుంటుంది. కథానాయకుడు ధనుష్ నటన ఆకట్టుకుంటుంది. మురళి పాత్రలో ఒదిగిపోయారు. టీనేజ్ యువకుడిగా కొన్ని సన్నివేశాల్లో కనిపించిన ఆయన, ఆ తర్వాత కార్పొరేట్ అవతారంలోనూ, పల్లెటూరి యువకుడిగానూ చాలా సహజంగా నటించారు. పల్లెటూరి యువతి కల్యాణి పాత్రలో నిత్యమేనన్ అత్యంత సహజంగా కనిపించారు. ట్రెండీగా కనిపించే మీరా పాత్రని షాలినీపాండే పోషించారు.



# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్

### కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు

### ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు

### భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య

### దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన



హైదరాబాద్,

వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం







కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం



ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్య నాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.









# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటిని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవిత...కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా దసరా వేడుకలు



**మంగపేట, అక్టోబర్ 03 ( అక్షర కలం )**

: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచిన విజయ దశమి (దసరా) వేడుకలను ములుగు జిల్లా మంగపేట మండల ప్రజలు గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. విజయదశమి (దసరా) పర్వదినం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు గురువారం ఉదయం పవిత్ర స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి తమ తమ ఇళ్ళల్లో ఇష్ట దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు విస్సావజ్ఝల నరేష శర్మ, కమలాపురం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ( రామాలయం )లో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీ కుమారాచార్యులు అధ్వర్యంలో గత పది రోజులు అమ్మవారిని రోజుకొక అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్ర శేఖర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు విప్పావజ్ఝల నరేష శర్మ, కమలాపురం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం ( రామాలయం)లో ఆలయ ప్రధాన ఆర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీ కుమారాచార్యులు ఆధ్వర్యంలో ఆయా ఆలయాల ప్రాంగణంలోని జమ్మి చెట్టు వద్ద గురువారం సాయంత్రం శమీ పూజ ( జెమ్మి చెట్టుకు పూజ ) కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆయా ఆలయాలలోని అమ్మ వారి విగ్రహాల వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధ పూజలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ విజయాన్ని చేకూర్చే విజయదశమి పర్వదినాని పురస్కారించుకొని జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఆడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపి(ఏఆర్)



కుమారస్వామి, ఎస్ బి ఎ సి పి మహేష్, ఎ ఆర్ ఎ సి పి సుశీల్ సింగ్, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు,నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఫుల్ కిక్కే కిక్కు.. రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి.అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది..




# మరికల్ మండల కేంద్రంలో దసరా సంబరాలు.

**– మరికల్ యువకమండలి, వినాయక మండలి ఆధ్వర్యంలో.**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 03, (అక్షర కలం)**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గురువారం దసరా పండుగ సందర్భంగా ముందుగా మరికల్ గ్రామపంచాయతీ భవనం దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హనుమాన్ వాడలో వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా దసరా కట్ట దగ్గర నూతనంగా నిర్మించిన భారీ 80 ఫీట్ల ఎత్తయిన ధ్వజస్తంభం పై కాషాయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం మరికల్ బస్టాండ్ ముందు ఉన్న సంత బజారులో ఏర్పాటుచేసిన రావణాసురి దహన కార్యక్రమంలో మరికల్ యువకమండలి ఏర్పాటుచేసిన శ్రీకాంత్ చారి ఆర్కెస్ట్రా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ విషయమై ఈ యువక మండలి అధ్యక్షులు నెలకొండి శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తాము నూతన కార్యవర్గం ఏర్పడి కేవలం 9 మాసములు గడిచిన ఈ స్వల్ప వ్యవధిలో ఎన్నో రకాల అద్భుత కార్యక్రమాలను చేయడం జరిగిందని వీటన్నిటికీ సహకరించిన గ్రామ పెద్దలకు, యువకులకు, వ్యాపారస్తులకు, తమ మాజీ యువకమండలి అధ్యక్షులకు సలహాదారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇంతటి కార్యక్రమం విజయవంతం అవడంలో సహకరించి తమ వంతు ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు, చిన్నారులు, స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అలాగే ఇంతటి పెద్ద కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ శాఖ వారు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాన్ని విజయవంతం చేయించినందుకు వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా అమ్మవారి శోభాయాత్ర

**చిట్యాల,: అక్షర కలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డులో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు లో భాగంగా కనకదుర్గ అమ్మవారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు భవాని మాలలు ధరించి అమ్మవారిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో కొలుచుకున్నారు. అమ్మవారి శోభాయాత్రను డప్పు



కళాకారులతో ఆటపాట నృత్యాలతో అంగరంగ వైభవంగా చిట్యాల పురవీధులలో సాగించారు ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, దాసరి నరసింహ , ప్రదీప్, దాసరి గణేష్, ఉపేందర్, దాసరి చంటి, తీగల పవన్, సన్నీ, బన్నీ, సంజయ్, భాను, డి గణేష్, కిట్టు, ఉదయ్, బబ్లు, విష్ణు, పుర ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.



# రామన్నపేట కాలనీలో అయ్యప్పలకు అన్నదానం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట కాలనీ లో శుక్రవారం అయ్యప్పలు మాల ధారణ చేశారు. మాల ధారణ తొలి రోజు పురస్కరించుకుని రామన్నపేట కాలనీలోని బొమ్మ స్వామి గుడి లో గొలుసుల తిరుమలరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కైకొండాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో స్వాములకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు.

# పెట్రోలియం, సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా 'వద్దిరాజు' మరోసారి ఎన్నిక

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మరోసారి పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు లోక్ సభ డిప్యూటీ సెకెరట్రి సుజయ్ కుమార్ శుక్రవారం నియామాక ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 31 మంది సభ్యులు గల ఈ కమిటీలో లోక్ సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10 మంది ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి నియామాకం అయ్యే ఈ కమిటీకి రవిచంద్ర వరుసగా మూడోసారి సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ దఫా పెట్రోలియం మరియు సహజ వాయువు స్టాండింగ్ కమిటీకి చైర్మన్ గా లోక్ సభ ఎంపీ సునీల్ దత్తాత్రేయ తట్కరే కొత్తగా ఎన్నికయ్యారు.

# వృద్ధుడు ఆత్మహత్య:



**చిట్యాల : అక్షర కలం , ప్రతినిధి:**

నల్గొండ జిల్లా చిట్యాల మునిసిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం కు చెందిన ఉయ్యాల శంకరయ్య (79) ఒంటరితనంతో విరక్తి చెంది శుక్రవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెంకు చెందిన ఉయ్యాల శంకరయ్య భార్య అయిదు నెలల క్రితం మృతి చెందడంతో గత కొద్దిరోజులుగా ఒంటరిగా ఉంటున్నాడు. మానసికంగా బాధపడుతూ ఉదయం 6 గంటలకు ఇంట్లోని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆతని కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మామిడి రవికుమార్ తెలిపారు.

# దండంపల్లి గ్రామంలో దుర్గామాత వద్ద లడ్డు కైవసం చేసుకున్న పాముగుండ్ల నవీన్ కుమార్ గౌడ్

**నల్గొండ రూరల్ అక్టోబర్ 03 అక్షరకలం : ప్రతినిధి**

మండలంలోని దండంపల్లి గ్రామపంచాయతీ సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత ప్రతిమ వద్ద ఉంచిన లడ్డుకు వేలంపాట శుక్రవారం నిర్వహించారు గ్రామానికి చెందిన నవీన్ కుమార్ గౌడ్ స్వామి లడ్డుని 30 వేల రూపాయలకు దక్కించుకున్నారు ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. నిర్వాహకులు ఆయనను మేళతాళాలతో ఊరేగింపుగా ఇంటి వద్దకు చేర్చారు . ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బంగారి ఉత్సవ కమిటీ సభ్యులు కొండ శ్రీనివాస్ ,ఆంజనేయులు, శ్రీకాంత్ ,శివ ,చిన్న బాబు ,రాకేష్, శివ, నరేష్, వంశి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...





# నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ ఉన్నం చిన్న వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న...



**నాగార్జున సాగర్, అక్షర కలం ప్రతినిధి:**

నిడమనూరు మండల నాగార్జునసాగర్ నియోజకవర్గ నిడమనూర్ మండలంలో జూనియర్ సివిల్ కోర్టు ఏజీపీ ఉన్నం చిన్న వీరయ్య మాతృమూర్తి ఉన్నం సుబ్బమ్మ మృతి చెందడంతో విషయం తెలుసుకొని శుక్రవారం నాడు వారి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి,ఉన్నం ఈశ్వర్ ప్రసాద్, కరుణాకర్,షేక్ ముస్తాఫ,కోడుమూరు వెంకటరెడ్డి, కోడుమూరు నారాయణ రెడ్డి,గజ్జల శివారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు....

# వైభవంగా శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ఉత్సవాలు. - ధన్వాడలో భారీ ర్యాలీ....

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03, (అక్షర కలం)**



నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవత ఉత్సవాలను గ్రామస్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగా వర్షాలు పుష్కలంగా కురవడంతో గ్రామస్తుల ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు వివరించారు. అనంతరం గంగమ్మ తల్లి ని గ్రామంలోని పలు వార్డులలో ప్రత్యేక రథం ద్వారా ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్యకారులు, గ్రామస్తులు, స్త్రీలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డి కృషితో..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ లో చర్చించి, మంజూరు చేయాల్సిందిగా.. గతంలో కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో..తాజాగా కేంద్రం స్పందించి మంజూరు చేసింది. కొత్తగా తెలంగాణ రాష్ట్రానికి.. నాలుగు కేటాయించగా.. అందులో ఒకటి భద్రాద్రి జిల్లాకు దక్కింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలప్పుడు.. ఆదివాసీ బిడ్డల విద్యాభివృద్ధి కోసం కేంద్రం చొరవ చూపాల్సిన అవసరం ఉందని.. ఈ మేరకు ముందుకు రావాలని కోరగా చేసిన అభ్యర్థనలు ఫలించాయి. ఎంపీ రఘురాంరెడ్డి చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరవడం పట్ల.. కాంగ్రెస్ పార్టీ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ నేతలు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి పట్ల శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# కృష్ణ బ్రిడ్జి చెక్పోస్ట్, కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ: - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.






**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 03, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం కృష్ణ బోర్డర్ చెక్పోస్ట్ ను అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్డర్ చెక్పోస్ట్ ను పరిశీలించి ఇక్కడ జిల్లా పోలీసులతో 24ఌ7 పర్మినెంట్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం కృష్ణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మ్యాప్ ను పరిశీలించి బోర్డర్లో ఉన్న గ్రామాలను జాతీయ రహదారి 167 పై రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, కేసుల రికార్డులు, జనరల్ డైరీ, తనిఖీ చేసి సిబంధికి ప్రతిరోజు రోల్ కాల్ తీసుకోవాలని, పక్కగా విధులు నిర్వర్తించాలని, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకొని, ప్రతి ఒక్కరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని అందరు ప్రజలకు



అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. మండల పరిధిలో నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా సరిహద్దు వద్ద పెర్మనెంట్ చెక్పోస్ట్ ఏర్పాటు చేసి అక్రమ రవాణా, నిషేధిత పదార్థాలు, దొంగతనాలు, మానవ అక్రమ రవాణా వంటి కార్యకలాపాలను అరికట్టడం అత్యవసరమని, చెక్ పోస్ట్ వద్ద పోలీసు బలగాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు వంటి సదుపాయాలు ఉండేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది విధులు పకడ్బందీగా నిర్వర్తించాలని ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుండాలని ఎస్పీ గారు సూచించారు. డయల్ 100 కాల్స్ పట్ల వేగవంతైన స్పందన కలిగి ఉండాలని బాధితులకు సహాయం అందించాలని తెలిపారు. పోలీసులు క్రమశిక్షణతో పని చేస్తేనే ప్రజలలో పోలీస్ శాఖ పై విశ్వాసం పెరుగుతుందని గుర్తు చేశారు. సరిహద్దుల వద్ద అనుమానాస్పద వాహనాలు వ్యక్తులపై నిఘా ఉంచి అక్రమ వ్యాపారాలు అక్రమ రవాణా, దొంగతనాలు జరగకుండా నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై ఎస్ఎం నవీద్, పోలీసు సిబంది ఉన్నారు.

# ఫలించిన మాజీ ఎంపీ నామ కృషి - రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు

## ప్రజల ఆశల సాకారం దిశగా మాజీ ఎంపీ నామ అడుగులు

## రాష్ట్రంలో మాజీ ఎంపీ నామకు పలువురి కృతజ్ఞతలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







ఖమ్మం: ఎట్టకేలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడంతో ఎంతోకాలంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం మాజీ ఎంపీ నామా చేసిన పోరాటానికి ఫలితం దక్కినట్టు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలకు అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ, కేంద్రీయ విద్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నిరంతర కృషి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత, విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారిన కేంద్రీయ విద్యాలయాల మంజూరులో నామ పాత్ర విశేషమైందనే చెప్పాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎంపీగా గెలిచిన నామ తన నియోజకవర్గానికి, రాష్ట్రానికి అనేక కేంద్ర పథకాలను తీసుకురావడంలో కృషి చేశారు. మొదటి సారి ఎంపీగా గెలిచినప్పటి నుంచే కేవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఆయన నిరంతర పోరాటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, కొత్త జిల్లాలు వచ్చిన నేపథ్యంలో 17వ లోక్సభలో అనేక సార్లు పార్లమెంట్ లో రాష్టనికి రావాల్సిన పలు కీలకమైన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడగటంతో పాటు, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రికి లేఖలు రాసి విజ్ఞప్తులు చేసి సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. దీర్ఘకాలిక కృషి ఫలితంగా కేంద్రం ఇటీవల నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు మంజూరు చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు %-% యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కింద, ములుగు జిల్లా కేంద్రం లో , వనపర్తి జిల్లా %-% నాగవరం శివార్ లో , జగిత్యాల జిల్లా %-% చెల్గల్ లో నూతనంగా కేవీ లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవీ లు 35, కొత్తగా మంజూరైనవి 4తో వాటి సంఖ్య 39 కు చేరనున్నవి. దేశవ్యాప్తంగా 57 కొత్త కేవీ లు మంజూరైతే అందులో 20 ఇప్పటివరకు కేవీ లేని జిల్లాలుకు, 14 %-% ఆశావహ జిల్లాలు, 4 %-% ఎల్డబ్ల్యూఈ జిల్లాలు, 5 %-% ఈశాన్య రాష్ట్రాలు/పర్వత ప్రాంతాలు వున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవీ మంజూరు కావడం ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. ఇది వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత స్థాయి పెంచడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ మరియు పారామిలటరీ దళాల సిబ్బంది, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్ఎమ్డీసీ, సింగరేణి బొగ్గు గనుల కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పిస్తుంది. నామ కృషితో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం కూడా స్థాపించబడింది. ఇది స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విద్యా రంగానికి మాత్రమే కాకుండా ఖమ్మం జిల్లాకు శాశ్వత అభివృద్ధి తీసుకురావడంలో నామ పాత్ర విశేషమైంది. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్యలపై లోతుగా ఆలోచించి, కేంద్ర స్థాయిలో ఫలితాలను సాధించే విజన్ ఉన్న నాయకుడుగా నామ నిలుస్తున్నారు అనుటలో సందేహం లేదు. నామ కృషి ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రం లో మరో మూడు కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై ప్రజలు, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# గ్రీన్ఫీల్డ్ హైవే సర్వీసు రోడ్డు ఏర్పాటు చేయండి. ..బిజేపి రాష్ట్ర అధ్యక్షులకు నెల్లూరి వినతి.

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం నుండి దేవరపల్లి వెళుతున్న గ్రీన్ఫీల్డ్ హైవే విషయంలో రైతులు పడుతున్న సమస్యలను బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపనేని రామచంద్ర దృష్టికి తీసుకువెళ్లారు. శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్ఫీల్డ్ హైవే వలన రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ సందర్భంగా వివరించారు. సత్తుపల్లి ఎగ్జిట్ వరకు సాగుతున్న ఈ హైవే నిర్మాణం భూములను రెండు ముక్కలుగా విభజించిందని, పొలాలకు వెళ్లే దారులు లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, ధాన్యం రవాణా వాహనాలకు దారి లేకపోవడంతో సాగు పనులు స్తంభించిపోతున్నాయని, చెరువులు%-%వాగులు%-%కాలువల క్రింద ఉన్న భూములకు చేరుకోవడమే కష్టసాధ్యమైందని నెల్లూరి వివరించారు. నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఉన్న ఈ భూములు నీటిపారుదల ఆధారంగానే పంటలు పండిస్తాయని, కానీ సర్వీసు రోడ్లు లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైందని చెప్పారు. హైవే కోసం రైతులు వ్యతిరేకం కాదని, కానీ వారి జీవనాధారాన్ని కాపాడే విధంగా వెంటనే ఇరువైపులా సర్వీసు రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సర్వీస్ రోడ్ నిర్మాణ విషయంలో జాతీయ నేతల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వినతి పత్రాన్ని కేంద్ర రహదారులు, రవాణా %ఆ% హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి లకు వినతి పత్రం పంపినారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి నాయకులు బండారు నరేష్, యార్లగడ్డ రాఘవ రావు తదితరులు ఉన్నారు.









మాజీ మంత్రి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత , రాం రెడ్డి దామోదర్ రెడ్డి గారి పార్థీవదేహానికి నేడు జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**మాజీ గవర్నర్ , బిజెపి పార్టీ సీనియర్ నేత బండారు దత్తాత్రేయ దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన అలయ్ - బలయి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**నాంపల్లి, హైదరాబాద్ అక్షర కలం ప్రతినిధి :**

ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ బండారు విజయలక్ష్మి గుత్తా సుఖేందర్ రెడ్డి ని ఘనంగా సత్కరించారు. అనంతరం దత్తాత్రేయని శాలువతో గుత్తా సుఖేందర్ రెడ్డి సన్మానించారు.

## మాజీ గవర్నర్,మాజీ కేంద్ర మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయ గారు నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు..

**అక్షర కలం/ ప్రతినిధి:**

దసరా పండుగ అనంతరం ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు,ప్రముఖులు,సాంస్కృతిక రంగ ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..సమాజంలో సామరస్యాన్ని,ఐక్యతను ప్రతిబింబించే అలాయ్ బలాయ్ ద్వారా తెలంగాణ సాంప్రదాయాల వైభవం మరింతగా వెలుగులోకి వస్తోందని మంత్రి పేర్కొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు దత్తాత్రేయ గారికి శుభాకాంక్షలు తెలుపుతూ,భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా కొనసాగాలని ఆకాంక్షించారు..



# దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేసిన మరికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్,03, (అక్షర కలం)**

విజయదశమి పండుగ సందర్భంగా శుక్రవారం మరికల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు నారాయణ పేట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, నారాయణ పేట జిల్లా సాధకులు, నారాయణ పేట తొలి శాసనసభ్యులు ఎస్ .రాజేందర్ రెడ్డి ని శేరివేంకటాపురం గ్రామంలో తన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మరికల్ మండల అధ్యక్షులు లంబాడి తిరుపతయ్య, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రవి కుమార్,మండల సినియర్ నాయకులు శెట్టి వీర బసంత్, ఉపసర్పంచ్ జి.జగదీష్, విష్ణువర్ధన్ రెడ్డి సోషల్ మీడియా విభాగం కోయిల్ కొండ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు నగదు, బహుమతుల పంపిణీ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 03, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని జిన్నారం గ్రామంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంటు విజేతలకు అదే గ్రామానికి చెందిన నంగి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో నగదు రూ,5000 రూపాయలు బహుమతి ఇవ్వడం జరిగింది.మరియు రన్నర్స్ కి బహుమతులు మరియు నగదు రూ,3000 రూపాయలు వాకిటి శ్రీనివాస్ అందజేశారు. మరియు టోర్నమెంట్ కి బాల్స్ అందించిన వారు ఎడవెల్లి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై నంగి మహేశ్వర్ రెడ్డి, వాకిటి శ్రీనివాస్, బాల స్వాములు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా దసరా పండుగకు వాలీబాల్ టోర్నమెంట్ లేదా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం అనబయతుగా జరుగుతా ఉందని, దీనివల్ల యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి జిల్లా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించడమే ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వినీత్ .



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 03, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన డాక్టర్ వినీత్ . ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జిల్లా ఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇంతకుముందు కొత్తగూడెం ఎస్పీగా మరియు మాదాపూర్ (డీసీపీ) డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వర్తించి బదిలీపై నారాయణపేట జిల్లా ఎస్పీగా రావడం జరిగింది. వీరు 2017 (బ్యాచ్) సంవత్సరంలో ఐపీఎస్ గా నియమితులయ్యారు. డిఎస్పి నల్లపు లింగయ్య జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ కి పూల మొక్క అందించి శుభాకాంక్షలు పలికారు.,

## సగర సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అక్షర కలం/ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా చండూర్ మండలం చామలపల్లి గ్రామంలో నల్లగొండ జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో చామలపల్లి గ్రామ సగర సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు నేర్లకంటి రవికుమార్ సాగర్..ప్రధాన కార్యదర్శి బల్గూరి కరుణాకర్ సాగర్.. నల్లగొండ జిల్లా మాజీ కోశాధికారి నేర్లకంటి



దయాసాగర్.. గార్ల ఆధ్వర్యంలో ఇట్టి కమిటీని ఎన్నుకున్నారు.. చామలపల్లి గ్రామ సంఘం నూతన అధ్యక్షుడిగా నేర్లకంటి యాదయ్య సాగర్..ఉపాధ్యక్షుడుగా రాసాల మల్లయ్య సాగర్.. ప్రధాన కార్యదర్శిగా..గొల్లూరి శేఖర్ సాగర్.. కోశాధికారిగా నేర్లకంటి రవి సాగర్.. లను ఎన్నుకోవడం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో చామలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నేర్లకంటి యాదయ్య సాగర్.. చామలపల్లి గ్రామ సగర సంఘం మాజీ అధ్యక్షుడు నేర్లకంటి శంకరయ్య సాగర్..నేర్లకంటి గోపాల్ సాగర్.. గోల్లూరు వెంకటేశం సాగర్..శ్రీను సాగర్..మర్రి శంకర్ సాగర్.. యాదయ్య సాగర్.. నేర్లకంటి ఆంజనేయులు సాగర్.. నేర్లకంటి యాలాద్రి సాగర్..పాండరయ్య సగర..ముత్తయ్య.. వెంకటయ్య సగర.. నేర్లకంటి లక్ష్మయ్య సాగర్.. నరేష్ సాగర్.. గంట లక్ష్మన్ సాగర్..వెంకటేశ్ సాగర్..గ్రామ సగర పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఇట్టి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..

## ధాన్యం బోనస్ త్వరలో రైతుల ఖాతాలో .- మంత్రి వాకిటి శ్రీహరి.





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 03, (అక్షర కలం)**


మక్తల్ : ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన సన్నధాన్యం క్వింటాలుకు ఐదువందల బోనస్ త్వరలో రైతులకు ఖాతాలో జమ అవుతుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి వాకిటి శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. కృష్ణ.మాగనూరు మండలానికు చెందిన రైతులు బోనస్ పై ఇటీవల మంత్రి దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆ ప్రాంత రైతులను పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. సన్నరకం పండించిన రైతులకు మద్దతు ధర ఇచ్చి వారినుండి ధాన్యం సేకరించిందని రైతులు నష్ట పోకుండా అధనపుగా బోన్స్ ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వ పాలసి కావడం వల్లా త్వరలో జరగబోయే క్యాబినెట్లో సమావేశంలో చర్చించి తదుపరి నిర్ణయానికి అనుగు ణంగా రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమచేసే చేస్తామని మంత్రి వాటికి శ్రీహరి రైతులందరికీ హమి ఇవ్వడం జరిగింది.ఇటివల ఎడతేరిపి లేకుండా కురిసిన అకాల వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను సంబంధిత రేవేన్యూ వ్యవసాయ.అదికారులతో సర్వే చేయించి నివేదిక ప్రకారం రైతులను ఆదుకోంటామని .తమ ప్రభుత్వం రైతుల పక్షపాతిఅని రైతులను అన్ని విదాలుగా ఆదుకోవడమే లక్ష్యం గా పనిచేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాగనూరు .కృష్ణ మండలాల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రోనిపల్లి లో ఘనంగా విజయదశమి ఉత్సవాలు.

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్, 03, (అక్షర కలం)**



నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల పరిధిలో ని మంత్రోనిపల్లి గ్రామం లో గురువారం రాత్రి దేవి నవరాత్రులను ఘనంగా భక్తి శ్రద్ధల తో అట పాట లతో అంగా రంగా వైభవం గా జరుపుకున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమం లో అమ్మవారి చీరలను వేలం పాట పాడటం జరిగింది మొదటి అవతారం చీర జి.రాజు ఐదు వేలకు, రెండో అవతారం చీర కే. మొగులయ్య మూడు వేలకు, మూడో అవతారం చీర ,నాల్గవ అవతారం చీర సి.రవి ఆరు వేలకు, ఐదో అవతారం ఛీరాని సి.రాజు ఆరు వేలకు, ఆరో అవతారం చీర జె.చెన్నాయా మూడు వేలకు, ఏడో అవతారం చీరని ఎస్. ఆంజనేయులు రెండు వేయిల ఐదు వందలకు, ఎనిమిది అవతారం చీరా పెట రాములమ్మ మూడు వేల ఐదు వందలకు, తొమిదవ అవతారం చీర ను టేకులపల్లి రమేష్ మూడు వేలకు, అలాగే శ్రీచక్రమ్ ఇరవై వేలకు, పదో అవతారం చీర ను కొల్లూర్ కావేరి మూడు వేలకు, పదకొండవ అవతారం చిరాను ఎస్.తిమయ్య అలాగే పచ్చి టెంకాయ పదహారు వందలకు వేలం పాటలో గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు,మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై.. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత








## బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ లు

అక్షర కలం/ ప్రతినిధి :

ఆ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నల్గొండ మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు అనంతరం కంచర్ల మాట్లాడుతూ.. మోసపు మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలలో చులకన అయిందని.. ఎక్కడి కక్కడ వారి నాయకులు.. ప్రజలను దోచుకుంటు న్నారని ప్రతి పనికి ఇంత అని రేటు గట్టి.. నక్క లాఎదురు చూస్తున్నారని.. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పనులు చేయించుకుని లబ్ధి పొంది, తీరా ఎన్నికల అయినప్పుడు పార్టీకి వెన్నుపోటు పొడిచారని, తనను కూడా అవమానపరిచే విధంగా వ్యవహరించారని.. వీటన్నిటికీ రేపటి స్థానిక సంస్థల్లో ప్రజలు సమాధానం చెప్పబోతున్నారని ఉన్నారు. దయచేసి కులాల ప్రస్తావన లేకుండా, అందరూ కలిసికట్టుగా, బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని కోరారు, రిజర్వేషన్ల కారణంగా కొంతమందికి పోటీ చేసే అవకాశం లభించకపోవచ్చని, వారంతా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కోసం పనిచేయాలని.. ఇందుకు వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ నాయకులు కార్యకర్తలుగా సమిష్టిగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని కోరారు.

# ఘనంగా దుర్గామాత ఊరేగింపు





నల్లగొండ,అక్షర కలం / ప్రతినిధి:

దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామగిరి లోని కనకదుర్గ దేవాలయంలో పదో రోజు సందర్భంగా పూర్ణాహుతి నిర్వహించి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి ఉదయ సముద్రంలో చక్కర స్నానం నిర్వహించారు. వందలాది మంది భక్తులు భజనలు కోలాటాలతో ఊరేగింపులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి రజనీకాంత్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్య సమాజ్ శోభాయాత్ర





నల్లగొండ అక్షరకలం ప్రతినిధి:

విజయదశమి సందర్భంగా ఆర్య సమాజ్ మందిరం ఆధ్వర్యంలో పాతబస్తిలోని ఆర్య సమాజ్ లో యజ్ఞము నిర్వహించారు. అనంతరం ఖడ్గదారి పాదూరు శ్రీనివాసరెడ్డి కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఖడ్గాన్ని అందజేశారు. అనంతరం కర్ర స్వాములు, కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు పాతబస్తీ, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, క్లాక్ టవర్, రామగిరి మీదుగా ఆర్య సమాజ్ చేరుకున్నారు. అనంతరం శోభాయాత్ర ముగింపు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ చైర్మన్ బోయపల్లి కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, షాపల్లి రవి ప్రసాద్, ఎర్రమద లక్ష్మీనర్స్, జోష్ణ, కటికం సత్తయ్య, జంజిరాల నాగరాజు, జొన్నలగడ్డ శశిరేఖ, పండిత్ విశ్వామిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తోపుల మైసమ్మ తొట్టెల పండగ

నల్లగొండ అక్షర కలం ప్రతినిధి:

దసరా సందర్భంగా స్థానిక లైన్ వాడీలోని కాలనీవాసులు 50 సంవత్సరాలుగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న తొట్టెల పండుగను ఘనంగా నిర్వహించారు. గురువారం లైన్ వాడీలో ములకల ముత్తమ్మ ఆధ్వర్యంలో తొట్టెలలో అమ్మవారి మేళ తాళాలతో, డబ్బులతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, బలి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగలక్ష్మి,సరస్వతి, వట్టేపు శోభన్ కుమార్, సూర్య దత్, జగన్ మోహన్, శ్రీకాంత్, ఐశ్విక తదితరులు పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్లకు మద్దతిస్తామని తెలిపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు





## అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని ప్రకటన ఇవ్వాలని కోరారు.

అక్షర కలం/ ప్రతినిధి :

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో విజయదశమి సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, కాన్వాయ్ లోని వాహనాలకు వాహన పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సతీసమేతంగా జమ్మి చెట్టుకు శమీ పూజ చేసి ఆయుధాలకు పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విజయదశమి పర్వదినాన అందరికి మంచి విజయాలు కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నన్నారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం దేశంలోనే చరిత్రలో నిలిచిపోయే విధంగా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుందన్నారు. చట్టపరమైన, న్యాయపరమైన అంశాలతో ముందుకు పోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బలహీన వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేస్తు జీవో ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. కొంత మంది కుహనా మేధావులు బలహీన వర్గాల నాయకులనుకునేవారు సహకరించక పోతే మౌనంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఇది చారిత్రాత్మక అంశం ఇంతకన్నా మంచిదంటే భారత ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం లీగల్ గా చేయాల్సిన వన్నీ చేసిందని, న్యాయ స్థానంలో గతంలో జడ్జిగా పని చేసిన వారు అవహేళనగా మాట్లాడుతున్నారని, ఆ పెద్దమనిషికి జ్ఞానం, అవగాహన ఉండాలన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య, రాజేందర్ ఏదో విధంగా మాట్లాడుతున్నారని, వారికి జ్ఞానం ఉంటే ఇంతకన్నా మంచి పద్ధతి చెప్పాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అని, న్యాయస్థానంలో పిటీషన్ వేసిన పిటిషనర్ కి దసరా సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ పిటిషన్ ఉపసంహరించుకోవాలని కోరారు. బిజెపి,బిఆర్ఎస్,సిపిఐ, సిపిఎం, ఎంఐఎం పార్టీలు మద్దతు తెలుపుతున్నాయనీ, బలహీన వర్గాల రిజర్వేషన్లకు అన్ని పార్టీల మద్దతు ఉందని న్యాయస్థానాలకు చెప్పే ప్రయత్నాలు చేసి, అఫిడవిట్లు సమర్పించాలన్నారు. ప్రజల ముందు దోషిగా నిలబడకుండా ఉండాలంటే ఈ కార్యాచరణ తీసుకోవాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలువేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్మికులకు సామాగ్రిని పంపిణీ చేశారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955